# సూర్య

మంగళవారం
05 మార్చి 2024
పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు


# టిడిపి నాయకుల ఇళ్ల పై దాడులు

- మాజీ మంత్రి నారాయణ టార్గెట్
- ఎన్నికలవేళ.. జిల్లాలో కలకలం
- తనిఖీల్లో 1.80 కోట్ల నగదు సీజ్
- డిటిసి ఫిర్యాదు మేరకే తనిఖీలు - ఎస్పి తిరుమలేశ్వర్ రెడ్డి












**నెల్లూరు, మేజర్ న్యూస్**ఎన్నికలు సమీపిస్తున్న వేళ జిల్లాలో రాజకీయం రసవత్తరంగా మారింది. ముఖ్యంగా రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు టిడిపిలో చేరడంతో ఆ పార్టీలో జోష్ మొదలైంది. ఇటీవల మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనకు వచ్చారు. ఆయన రాకతో తెలుగు తమ్ముళ్లు ఉత్సాహంతో ఉరకలు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం టిడిపి నేతల ఇళ్ల పై దాడులు ఆ పార్టీలో కలకలం సృష్టించాయి. ముఖ్యంగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ ను టార్గెట్ చేసినట్లు తెలుస్తోంది. నారాయణ అనుచరులు, సానుభూతిపరుల నివాసాల లో పెద్ద ఎత్తున సోదాలు నిర్వహించారు. దీంతో ఆ పార్టీ నేతలు ఒకసారి గా ఉలిక్కిపడ్డారు. హుటాహుటిన దాడులు జరుగుతున్న ప్రాంతాలకు టిడిపి నేతలు చేరుకొని ఆందోళనకు దిగారు. తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ జెడ్పిటిసి ముప్పాళ్ళ విజేత రెడ్డి నివాసంలో సోదాలు జరుగుతున్నాయని తెలుసుకున్న టిడిపి జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి జిల్లా మహిళ అధ్యక్షురాలు పనబాక

మిగతా 2లో

## వేరుశనగ సేకరణకు నేటి నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం



**- రైతులు సీఎం యాప్ లో నమోదు చేసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ హరి నారాయణన్**

**నెల్లూరు, కలెక్టరేట్ ,(మేజర్ న్యూస్)** జిల్లావ్యాప్తంగా నేటి నుంచి వేరుశనగ సేకరణకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ వారి చాంబర్లో కొనుగోలు కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 4273 ఎకరాల్లో వేరుశనగ పంటను రైతులు సాగు చేసి ఉన్నారని, ప్రభుత్వం వారి నాణ్యత ప్రమాణాలు మేరకు ఒక క్వింటాకు రూ.6377 కనీస మద్దతు ధరగా ప్రకటించినట్లు తెలిపారు. ప్రతి రైతు భరోసా కేంద్రం పరిధిలో వేరుశనగ పంట మార్కెట్ ధర కనీస మద్దతు ధర కన్నా తక్కువ ఉన్నచో మార్క్ ఫెడ్ ద్వారా వేరుశనగ కొనుగోలు కేంద్రాలను

మిగతా 2లో

## "ఆనం"తో "వేమిరెడ్డి" భేటీ -సుదీర్ఘచర్చలు





**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఆర్థికశాఖామాత్యులు, వెంకటగిరి శాసనసభ్యులు, ఆత్మకూరుకు కానున్న తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డితో సోమవారం మాజీ రాజ్యసభసభ్యులు, ఇటీవలనే చంద్రబాబునాయుడు సమక్షంలో తెలుగుదేశంలో చేరిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి బేటీ అయ్యారు. ఆనం స్వగృహానికి వెళ్ళిన వేమిరెడ్డిని ఆయన స్వాగతించి శాలువా,పుష్పగుచ్ఛంతో సన్మానించారు. మాజీ నెల్లూరు కార్పోరేటర్ ఆనం రంగమయూర్‌రెడ్డికూడా వేమిరెడ్డిని ఘనంగా సన్మానించి స్వాగతించారు. అనంతరం రామనారాయణరెడ్డి అక్కడున్న తమ అనుచరులను వేమిరెడ్డికి పరిచయం చేశారు. తదుపరి రామనారాయణరెడ్డి,ప్రభాకర్‌రెడ్డిలు సుదీర్ఘంగా రజకీయచర్చలు జరిపారు. జిల్లా వ్యాప్తంగా రామనారాయణరెడ్డికి తగిన అనుచరగణం కలిగి ఉండడం, ఎన్నికల్లో ప్రభావితం చేయగల నేత కావడం,



త్వరలో జరుగనున్న ఎన్నికల్లో నెల్లూరు పార్లమెంటుకు తెలుగుదేశం అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆత్మకూరు అసెంబ్లీకి తెలుగుదేశం అభ్యర్థిగా రామనారాయణరెడ్డి

మిగతా 2లో

# బలమైన అభ్యర్థి కోసం ఎదురుచూస్తున్నాం

### ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

### అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మేకపాటి

### బాధిత కుటుంబానికి స్వంత నిధులు అందచేసిన ఎమ్మెల్యే



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్.** రానున్న ఎన్నికల్లో ఆత్మకూరు నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ తరపున తాను పోటి చేస్తున్నానని, నాకు ప్రత్యర్థిగా ఎవరైన బలమైన అభ్యర్థిగా రావాలని ఎదురుచూస్తున్నామని, సంవత్సరం రోజుల నుంచి చెబుతున్నారే కానీ ఎవరూ అభ్యర్థిగా మాత్రం కనిపించడం లేదంటూ ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం ఏఎస్ పేట మండలంలోని తాతిరెడ్డిపల్లి, పుట్టువారిపల్లి, రాజవోలు గ్రామాలలో విజయీభవ యాత్రను ఎమ్మెల్యే మేకపాటి విక్రంరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగాఆయా గ్రామాలకు విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక మహిళలు కర్పూరహారతులతో స్వాగతం పలికారు. అలాగే ఆయా గ్రామాల్లోని దర్గాలు, దేవాలయాల్లో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రత్యేక పూజలునిర్వహించారు. అనంతరం ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలందరికి సంక్షేమాన్ని అందించారని, అలాంటి సంక్షేమ పాలన కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ వైఎస్సార్సీపీ గుర్తు ఫ్యాన్ కు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. రాజవోలు పంచాయతీ పరిధిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో రూ.9.14 కోట్లు సంక్షేమాభివృద్ధి కోసం అందచేశారని వివరించారు. అంతేకాక గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా అభివృద్ధి పనులకు రూ.14 లక్షలు అందచేయడం జరిగిందని తెలిపారు. పేదవారి స్వంతింటిని కలను నిజం చేసేందుకు జగనన్న లే అవుట్ ల ద్వారా రూ.43.20 లక్షలను ఖర్చు చేసామని, స్వంత స్థలం కలిగిన వారికి రూ.3.60 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు ముఖ్యంగా జగనన్న రెవెన్యూ వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల ఫలితంగా రాజవోలు పంచాయతీ పరిధిలో 99 మంది రైతుల సమస్యలుపరిష్కరించగలిగామని తెలిపారు అందులో చుక్కల భూముల సమస్యలు 62 ఎకరాలు ఉంటే నోషనల్ ఖాతాల సమస్యలు పరిష్కారం కావడంతో 225.75 ఎకరాల్లో భూ సమస్యలు పరిష్కారమైనట్లు తెలిపారు అలాగే వైఎస్సార్ జలకళ పథకం ద్వారా 14 బోర్లు మంజూరు అయ్యాయని, పేర్కొన్నారుఇప్పటి వరకు గ్రామస్తులు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించామని, రాబోయే రోజుల్లో ప్రజలు కోరిన మౌళిక సదుపాయాల కల్పనతో పాటు ఓవర్ హెడ్ నిర్మాణం, శ్మశానానికి దారి ఏర్పాటు అన్ని పనులు పూర్తి చేస్తామనిహామీఇచ్చారు అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విజయీభవయాత్రలో భాగంగా గత ఐదు సంవత్సరాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమాన్ని వివరిస్తూ, రానున్న రోజుల్లో ప్రజలకు ఏం చేస్తామో తెలియచేస్తూ కొనసాగిస్తున్నామని తెలిపార ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీ అభ్యర్థిగా గత సంవత్సరం రోజులుగా మీడియా వారే చెబుతున్నారని, ఇంకా ఎవరూ వస్తారో ఆ పార్టీ వారే నిర్ణయించుకోలేదన్న విషయం తెలుస్తుందన్నారు. ఎవరు వచ్చినా భయపడేది లేదని, ప్రజలందరి ఆశీర్వాదంతో తప్పక విజయం సాధిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించే వారికే ఓటు వేస్తారే తప్పా చుట్టపుచూపుగా నియోజకవర్గాన్ని పలకరించే వారికి ఓట్లు వేయరని, తాను సైతం బలమైన అభ్యర్థి కోసం చూస్తున్నానని, ఎవరు ప్రత్యర్థిగా వచ్చిన ధీటుగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అనంతరం రాజవోలులో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లీనిక్ భవనాలను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రారంభోత్సవం నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థలన్నింటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విజయీభవయాత్రలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు ఇటీవల భర్తను కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వల్లెపు రాధమ్మ కుటుంబ పరిస్థితిని వివరించారు. దీంతో స్వయంగా ఎమ్మెల్యే మేకపాటి వారి నివాసానికి చేరుకుని ఆమె భర్త రవీంద్ర మృతికి గల కారణాలను తెలుసుకున్నారు. ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలుసుకుని తన స్వంత నిధులు రూ.50వేలు అందచేసి పిల్లలను బాగా చదివించాలని, తామంతా తోడుగా నిలుస్తామని ఆ కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు పందిళ్లపల్లి రాజేశ్వరమ్మ రాజవోలు సొసైటీ మాజీ చైర్మన్ కాటంరెడ్డి నరసింహారెడ్డి జె సి ఎస్ మండల కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డిమండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సందాని భాషా రాజవోలు సర్పంచ్ నరసయ్య రాజోలు సొసైటీ అధ్యక్షులు కల్లూరు ప్రభాకర్ రెడ్డి ఎంపీటీసీ సభ్యులు నీలం వీరయ్య మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకులుమండల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మాట ఇస్తున్న రూరల్ ను నెంబర్ వన్ డెవలప్మెంట్ కాన్స్టెన్సీగా చేసి చూపెడతా - రూరల్ వైసీపీ అభ్యర్థి ఆదాల



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్.....** నా రాజకీయ జీవితంలో ఏనాడు కూడా ప్రజలకు వాగ్దానం చేసిన మాటను తప్పిన సందర్భాలు లేవని నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. నేను మాట ఇస్తున్నాను నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని నెంబర్ వన్ డెవలప్మెంట్ కాన్స్టెన్సీగా చేసి చూపెడతానని రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు తెలియజేశారు ఈమేరకు ఆయన సోమవారం రూరల్ నియోజకవర్గంలోని 32వ డివిజన్లోని పార్క్ సెంటర్ నుండి ఆ డివిజన్ కార్పొరేటర్ తాళ్లూరు అవినాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి స్థానిక ప్రజలకు ఆప్యాయతతో అభివాదం చేస్తూ రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి అండగా, రూరల్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనకు సంపూర్ణ మద్దత్తు ఇవ్వాలని కోరారు. స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నాకు ఇవే చివరి ఎన్నికలని, ఇక రానున్న(2029) ఎన్నికల్లో పోటీ చేయనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తాను నియోజకవర్గ ప్రజలకు మాట ఇస్తున్నాను మంచి చేసిన ఎమ్మెల్యేగా మీ గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోవాలి అదే నా జీవితాశయమని రూరల్ వైఎస్సార్సీపీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి వెల్లడించారు. రానున్న ఐదేళ్ల కాలంలో రూరల్ ప్రజల ప్రజాప్రతినిధిగా రూ.1000 కోట్ల నిధులతో శాశ్వత అభివృద్ధి నిర్మాణ కార్యక్రమాలు చేపట్టే విధంగా మాస్టర్ ప్రణాళికను సిద్ధం చేయడం జరిగిందని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిమిత్తం 32వ డివిజన్ కు విచ్చేసిన తనకు ఇంత పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు అపూర్వ ఘన స్వాగతం పలికి, ఆధరాభిమనాలు చూపిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. అదేవిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి నిర్మాణ కార్యక్రమాలకు ఆకర్షితులై తనపై ఎంతో నమ్మకం ఉంచి నేడు వైఎస్ఆర్సీపీలో చేరిన ప్రతి ఒక్కరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని, భవిష్యత్తులో వారందరికీ అండగా ఉంటానని రూరల్ వైయస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమ పథకం లబ్ధి ఎటువంటి దళారీల వ్యవస్థ, అవినీతి లేకుండా చేకూరిందని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను తూ.చా తప్పకుండా అమలు చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. తాను ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్న 10 నెలల కాలంలోనే 150 కోట్ల రూపాయలకు పైబడి అభివృద్ధి నిర్మాణ కార్యక్రమాలు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పూర్తి చేయడం జరిగిందని రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సిహెచ్ హరిబాబు యాదవ్, క్లస్టర్ అధ్యక్షులు బెజవాడ మేఘనాథ్ సింగ్, ఏఎంసి డైరెక్టర్ స్వర్ణ జీవన్ ప్రసాద్, అజీజ్, అబ్దుల్ రజాక్, టీఎల్ఎఫ్ అధ్యక్షురాలు నందూరి హరిత రెడ్డి, కో ఆప్షన్స్ సభ్యురాలు సయ్యద్ మొబీనా, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షులు పాలకిర్తి రవికుమార్, చెన్నారెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, రొంపిచర్ల సుబ్బారెడ్డి, మైపాడు అల్లాబక్షు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## "ఆనం"తో "వేమిరెడ్డి" బేటీ -సుదీర్ఘచర్చలు

పోటీచేయనుండడంతో వారిరువురు తాజా రాజకీయపరిణామాల గురించి సుదీర్ఘంగా గంటన్నరపాటు చర్చించుకున్నారు. పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల పరిస్థితి, పోటీచేయనున్న అభ్యర్థులు, విజయావకాశాలు తదితర అంశాల గురించి వేమిరెడ్డి,ఆనంలు నిశితంగా చర్చించుకున్నారు. ఈకార్యక్రమంలో వేమిరెడ్డితోపాటు ఇటీవలనే తెలుగుదేశంలో చేరిన పోలుబోయిన అనిల్కుమార్యాదవ్, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, ఆనం అనుచర నాయకులు చిట్టమూరు వెంకటేశ్వర్లురెడ్డి, చిట్టమూరు వెంకురెడ్డి, తాతిరెడ్డి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ సేకరణకు

## నేటి నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం

ఏర్పాటుచేసి ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. వేరుశనగ రైతులందరూ నేటి నుంచి ఈనెల 25 వరకు సీఎం యాప్ లో గాని, రైతు భరోసా కేంద్రాలను సంప్రదించి గాని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో మార్క్ ఫెడ్ డిఎం పవన్ కుమార్, డిఆర్ డిఎ పి డి సాంబ శివారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, డి సి ఓ సుధా భారతి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుల ఇళ్ల పై దాడులు

భూలక్ష్మి లు ఆమెను పరామర్శించారు.

**– డిటిసి ఫిర్యాదు మేరకే దాడులు.. జిల్లా ఎస్పీ**

నారాయణ విద్యాసంస్థలు, ఎన్ స్పీరా మేనేజ్మెంట్సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ లో జరిగిన మోసపూరిత లావాదేవీలలో ఆ సంస్థ ఎండి పునీత్ పై కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం అయినా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దాడులకు సంబంధించి వివరాలను వెల్లడించారు. ఈ కేసులో భాగంగా తనిఖీలు చేపట్టినట్లు ఆయన చెప్పారు. తనిఖీలలో భాగంగా 1.80 కోట్ల అనధికార నగదును సీజ్ చేసినట్లు ఎస్పీ వివరించారు. డిటిసి ఫిర్యాదు మేరకు దాడులు చేపట్టేమన్నారు. ఎం వి యాక్ట్ కింద కట్టవలసిన టాక్స్ ఎగవేత, నకిలీ డాక్యుమెంట్స్ దాఖలపై నారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీ, అనుబంధ సంస్థ ఎన్ ఎస్ పి ఐ ఆర్ ఏ మేనేజ్మెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ పై కేసు నమోదు చేయడం జరిగింది అన్నారు.

## ఘనంగా లైన మ్యాన్ దినోత్సవ వేడుకలు





**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)**నెల్లూరు నగరం విద్యుత్ భవన్ లోని స్కాడా బిల్డింగ్ లో లైన్ మ్యాన్ దినోత్సవ వేడుకలను సోమవారం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టౌన్ ఏ. సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా పాల్గొన్న జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ వి.విజయన్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థ కు ఓ%డ% ఎమ్(ఆపరేషన్%డ%మెయింటనెన్సు) సిబ్బంది పిల్లర్ లాంటి వాళ్లు కొనియాడారు. ప్రతి సంవత్సరం జాతీయ భద్రతా వారోత్సవాలలో భాగంగా మార్చి 4 వ తేదీని లైన్ మ్యాన్ దినోత్సవం గా పరిగణించబడుతుందని తెలిపారు. విద్యుత్ సిబ్బంది ఉద్యోగం చాల జాగ్రత్తగా చేయాలని ప్రమాదాలు జరగకుండా చూడాలని తెలిపారు మరియు ఒక బ్రేక్ డౌన్ వచ్చింది అందరూ కలిసికట్టుగా పనిచేస్తే మంచి ఫలితాలు ఉంటాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ శ్రీధర్, మధుసూదన్ రెడ్డి , కిరణ్ మరియు డివిజన్లోని అసిస్టెంట్ ఇంజనీర్స్ ,సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మేకపాటి

## వింజమూరుకి రాక



**వింజమూరు మేజర్ న్యూస్** ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి బుధవారం వింజమూరు రానున్నారని మండల వైసీపీ కన్వీనర్ రేవునూరి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సమన్వయకర్త చేతుల మీదుగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో ఉన్న ఎస్వీ కన్వెన్షన్ హాల్ లో జరిగే నవరత్నాలలో భాగంగా పేదలందరికీ ఇళ్ల పట్టాలను అందజేస్తారని తెలిపారు ఈ కార్యక్రమానికి వింజమూరు మండలంలోని జడ్పిటిసి సభ్యులు ఎంపీపీ సర్పంచులు ఎంపీటీసీలు వార్డు మెంబర్లు పార్టీ వివిధ విభాగాలకు చెందిన ప్రతినిధులు సోషల్ మీడియా ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

## ఇంటర్ పరీక్షలకు 10మంది గైర్హాజరు

**ఉదయగిరి మేజర్ న్యూస్.** స్థానిక ఏఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో సోమవారం జరిగిన మొదటి సంవత్సరం ఇంగ్లీషు పబ్లిక్ పరీక్షలకు 10 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు పరిక్షా కేంద్ర ఛీఫ్, డిపార్ట్మెంట్ అధికారులు రమణ, కమలహాసన్లు తెలిపారు. ఈపరీక్షకు 338మంది విద్యార్థులు హాజరు కావల్సి వుండగా 328మంది హాజరైనారన్నారు. ప్రశాంతంగా పరీక్షలను నిర్వహించామన్నారు.

## తెగుళ్ల పట్ల అప్రమత్తంగా వుండాలి.



**ఉదయగిరిమేజర్ న్యూస్.** ఉదయగిరి ఉద్యానవన శాఖ కార్యాలయ పరిధిలోని నాలుగుమండలాల్లో పండ్లతోటలు సాగు చేసిన రైతులు పంటకు తెళ్లుసోకకుండా అధికారుల సూచనలమేరకు తగుజాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా వుండాలని ఉద్యానవన శాఖ అధికారిణి జయశ్రీ పేర్కొన్నారు. ఆమె సోమవారం ఉదయగిరి సమీపంలో సాగుచేసిన బత్తాయి పంటను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె పంటకు బంక తెగులు ఉన్నట్ల గుర్తించారు తెగులుఇవారణకుబైబ్యాక్స్ మందును చెట్టు మొదలుకు పూయడం ద్వారా నివారించుకోవచ్చని రైతులకు సూచించారు. ప్రధానంగా వేరు తగులుకూడా సోకతుందన్నారు. తన పరిధిలో సుమారు1500ఎకరాల్లో బత్తాయి సాగులో వుంద న్నారు."తోటల సాగురైతులు ఉద్యాన వన అధికారులను సంప్రదించి సూచనలు, సలహాలు సాటిస్తూ అధిక దిగుబడులు సాదించవచ్చన్నారు.

## వలస కూలి పిల్లలకు సైతం

## పోలియో చుక్కలు పంపిణీ

**దొరవారిసత్రం (సూర్య) మేజర్ న్యూస్:**–అర్హత కలిగిన5 ఏళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు అందించడం ప్రధాన లక్ష్యం. అందులో భాగంగా దొరవారిసత్రం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సి హెచ్ ఓ సంపూర్ణమ్మ, హెచ్ ఎస్ గోపి కిరణ్ వలస కూలి పిల్లలైనా ఇటుక బట్టీల పరిశ్రమలో ఉన్న చిన్నారులకుపోలియో చుక్కలు అందించారు. అంతేకాకుండా కొన్ని రకాల సంచార జాతుల పిల్లలు న్న నివాసాలను గుర్తించివారికి పోలియో చుక్కలు వేశారు. మండల పిహెచ్సి పరిధిలో పొలాలు, ఇటుక బట్టీలు, అడవుల మధ్య తాత్కాలిక అన్నివాసమున్న పిల్లలందరికీ పోలియో చుక్కలు అందించడం జరిగింది.

# నెల్లూరు కార్పొరేషన్ స్పందన లో జనసేన

## రోడ్లు ముందా సైడ్ కాలువలు డ్రైనేజీ గుంటలు ముందా

**నెల్లూరు మేజర్ న్యూస్** సండే మార్కెట్ వద్ద రోడ్డుకి ఇరువైపులా కనీసం అరడుగు ప్రవహించే కాలువ కూడా లేదు. దీనివల్ల చిన్నపాటి వానలకే చుట్టు చుట్టుపక్కల ప్రాంతాలన్నీ మునిగిపోయే పరిస్థితి ఉంది అదేవిధంగా లీలా మహల్ సెంటర్లో అండర్ డ్రైనేజీ నీ వ్యవస్థీకరీకరించకుండా పైన సిమెంటు రోడ్డు వేశారు. ఇక్కడ కూడా రేపు వానల విషయంలో డ్రైనేజీ కాలవల నీరంతా రోడ్లపై ప్రవహించే పరిస్థితి ఉంది గాంధీ బొమ్మ వద్ద నగర ప్రధాన కూడలి చిన్నపాటి వాన కే మరుగు నీరంతా మోకాలు లోతు చేరుతుంది దీనికి కారణం మొదట గల అయిదారు షాపులు మాత్రమే డ్రైనేజీ సైడ్ కాలవలా పై టాప్ ఎత్తే విధంగా ఏర్పాటు చేసుకొని ఉండగా 10మీటర్ల దాటిన తర్వాత ప్రతి ఒక్కరు కూడా సిమెంట్ కాంక్రీట్ తో కాలువలు మూసివేయడం వల్ల అక్కడ పూడిక తీయకపోవడం వల్ల మరుగు నీరు ప్రవహించకుండా అలాగే నిలువ ఉండి దోమలు రోగాలకు కారణం అవుతున్నాయి వీటన్నిటిని నివారించవలసిందిగా కమిషనర్ ని కోరడం జరిగింది ఆయా ప్రాంతాల ఇన్స్పెక్టర్ను పిలిచి విచారించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా తెలిపారు దశాబ్దాలు గడిచిన ఈ మరుగు నీరు మాత్రం నగరం నడిబొట్టులో ప్రవహించే విధంగా అసహ్యామైన పరిస్థితి ఉంది. దీని మీద చర్యలు తీసుకోపోతే జనసేన పార్టీ తరఫున పోరాటం చేసి వ్యవస్థ కాలవలు డ్రైనేజీ వ్యవస్థను నవీకరించే వరకు నిరసనలు ప్రదర్శిస్తామని తెలిపారు.

ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయగల పొంగూరి నారాయణ విజయం ఈ రోజు మన నెల్లూరు పట్టణ వాసులకి ఎంతో అవసరమని గుర్తు చేశారు.



అండర్ డ్రైనేజీ,సిమెంట్ రోడ్లు మరియు మినరల్ వాటర్ ప్రజలకందే విధంగా గత ప్రభుత్వం లో మంత్రిగా ఉన్నప్పుడు చేసిన సేవలను గుర్తించి అందరూ కూడా ప్రజా ప్రభుత్వ అభ్యర్థి పొంగూరి నారాయణ కి ఓటు వేసి గెలిపించాల్సిందిగా పిలుపునిచ్చారు అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కూడా అభివృద్ధికి అవకాశం ఇచ్చే అభ్యర్థులకే ప్రజా మన్ననలు ఉన్న అభ్యర్థులకే మక్కువ చూపే విధంగా ఎంపిక చేసారని తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆశయాల అనుగుణంగా నిలబడిన ఈ అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత ఉందని కూడా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,పట్టణ కార్యదర్శి హేమచంద్ర యాదవ్, షాజహాన్,బన్నీ, వరా, బాలు తదితరులు పాల్గొన్నారు.

# వలస కూలీ పిల్లలకు విద్యాబుద్ధులు అక్కర్లేదా?





## ఇటుక బట్టీల వద్ద బడి ఈడు పిల్లలు.. ఇటుక బట్టీల మధ్య నలుగుతున్న బాల్యం

దొరవారిసత్రం (సూర్య) మేజర్ న్యూస్:–నిరక్షరాస్యత శాతం తగ్గించాలని, అక్షరాస్యత శాతం పెంచాలన్న ప్రభుత్వ ఉద్దేశం ఆచరణ సాధ్యంలో సత్ఫలితాలు సాధించలేదనడానికి కొన్ని నిదర్శనాలు ఉంటున్నాయి. బడి ఈడు పిల్లలు పాఠశాలలో ఉండాలన్న ప్రభుత్వాన్ని నాదం తప్పటడుగు వేస్తోంది. ఎందరో శ్రమజీవుల బిడ్డలు బడి ఈడు వయసు పై పడుతున్న వారి బడిలో ఉండక, కన్నవారి వెంబడి పలు ప్రాంతాల సంచార శ్రమజీవులుగా మారడంతో ప్రాంతం కానీ ప్రాంతాల్లో తల్లిదండ్రుల చేసే కూలీ పనులకు బడి ఈడు పిల్లలు బలైపోతున్నారు. తిరుపతి జిల్లా, దొరవారి సత్రం మండలంలో కుప్పారెడ్డిపాలెం, దొరవారి సత్రం మండల సమీపంలో ప్రారంభమైన ఇటుకల తయారీ కుటీర పరిశ్రమలు కూలీలుగా మారిన ఎందరో పిల్లలు 6 ఏళ్ల పైబడి 10సంవత్సరాలు దాటుతున్న ఎందరో పిల్లలు బడికి వెళ్లలేక, నెలలు తరబడి ఇటుక బట్టీల మధ్య కాలం గడిపి పిల్లలు అక్షరాభ్యాసానికి దూరమవుతున్నారు. సంచార జీవుల పిల్లల కోసం అందుబాటులో ఉన్న పాఠశాలలో చేర్పించి విద్యా బోధనలు అందించాల్సి ఉండగా ఇలాంటి బడి మానేసిన సంచార కూలీల పిల్లలను నిరక్షరాశుల జాబితాలో చేరేస్తున్నారు. ఇటుక బట్టి యజమానులు కూడా పిల్లల తల్లిదండ్రుల చేత పనులు చేయించి పబ్బం కడుపుకుంటున్నారు కానీ పిల్లల బంగారు భవిష్యత్తు ఆదిలోనే అక్షర పునాదులకు అవకాశం లేకుండా చేస్తున్నారు. ఇటుక బట్టీల లో పనిచేసే ప్రీ స్కూల్ పిల్లలను అందుబాటులో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలి. ఆరేళ్ల పైబడిన పిల్లలను ప్రాథమిక పాఠశాలలో చేర్పించి వారికి విద్య బుద్ధులు అందేలా చూడాల్సిన బాధ్యత ఇటుక బట్టీల యజమానులపై ఎంతైనా ఉంది. అంతేకాకుండా వారి ఆరోగ్య పరిస్థితి, పలు రోగాల చికిత్సకు ఓ ఆర్ ఎం పి డాక్టర్ నైనా నియమించుకోవాలి. కానీ ఆ చిన్న కుటీర పరిశ్రమల్లో నిబంధనల మేరకు కూలీలకు అందించాల్సిన వసతి సౌకర్యాలు కల్పించడం లేదని తెలుస్తోంది. వీటిని పరిశీలించాల్సిన లేబర్ ఆఫీసర్లు ఏనాడు అక్కడ జరిగేవసతి,సౌకర్యాలు వలస కూలీలకు అందుతున్నాయా లేదన్నది పర్యవేక్షించిన దాఖలాలు కనిపించడం లేదని ఆరోపణలుఉన్నాయి. సంబంధిత విద్యాశాఖ, లేబర్ ఆఫీసర్స్ ఇలాంటి సంఘటనలపై పర్యవేక్షించి వలస కూలి ఇటుక బట్టీల నిర్మాణాల పనులు చేస్తున్న పిల్లలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబుద్ధులకు ప్రోత్సహించి, తదుపరి చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని విద్యావంతుల, సంఘ సేవకులఅభిప్రాయాలు ఉన్నాయి.

# కారును ఢీకొన్న ఆర్టీసీ బస్సు.



**గూడూరు రూరల్. మేజర్ న్యూస్ .** 16 నెంబర్ జాతీయ రహదారి పైనున్న. నారాయణ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో. మినీ బైపాస్ రోడ్డు వద్ద ముందు వెళ్తున్న కారును. వెనక నుండి ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో కారు వెనుక భాగం నుజ్జు నుజ్జు అయ్యింది .ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకుండా ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు .కర్ణాటక నుంచి కారులో రాజమండ్రి వెళుతున్న ఐదు మంది ఎటువంటి గాయాలు కాకుండా ప్రమాదం నుంచి బయటపడ్డారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరిక్షలు -989మంది హాజరు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో సోమవారం ఇంటర్మీడియట్ ప్రథమసంవత్సర విద్యార్థులకు పబ్లిక్‌పరిక్షలు ఎలాంటి అవాంఛనీయసంఘటనలు లేకుండా ప్రశాంతంగా జరిగాయి. శుక్రవారం పరిక్షలు ప్రారంభమైన సంగతి తెల్సిందే. పట్టణంలోని శ్రీ షిరిడిసాయిరామ్ జూనియర్ కాలేజి, ప్రభుత్వ జూనియర్‌కాలేజి, బిఎస్‌ఆర్ జూనియర్‌కాలేజి, ప్రియదర్శిని జూనియర్ కాలేజిల్లో పరిక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 1058మంది విద్యార్థులకుగాను 989మంది హాజరుకాగా 69మంది గైర్హాజరయ్యారు. శ్రీషిరిడిసాయిరామ్ కాలేజిలో 264మందికిగాను256మంది హాజరుకాగా అక్కడ చీఫ్‌గా కె.పెంచలయ్య, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌గా ఐ.శిరీష వ్యవహరించారు. ప్రియదర్శిని కాలేజిలో 219మందికిగాను 202మంది హాజరయ్యారు.అక్కడ చీఫ్‌గా ఐ.లవకుమార్‌రెడ్డి, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌గా జాన్‌లు వ్యవహరించారు. ప్రభుత్వ జూనియర్‌కాలేజిలో 302మందికిగాను 269మంది హాజరుకాగా ఇక్కడ చీఫ్‌గా పి.లక్ష్మిరెడ్డి, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌గా రాజారామ్‌రెడ్డి వ్యవహరించారు. బిఎస్‌ఆర్ కాలేజిలో 273మందికిగాను 262మంది హాజరుకాగా అక్కడ చీఫ్‌గా ఎం.నిరంజన్‌కుమార్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌గా ఎం.వి.చంద్రశేఖర్‌లు వ్యవహరించారు. పరిక్షల కస్టోడియన్‌గా ఎం.సుకుమార్ వ్యవహరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా స్థానిక ఎస్‌ఐ ముత్యాలరావు తతమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

## ఘనంగా శ్రీదేవి,భూదేవిసమేత వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలం మహిమలూరులో భారతరక్షణశాఖ సాంకేతికసలహాదారు డాక్టర్ గుండ్రా సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీదేవి,భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం వీనులవిందుగా భక్తుల కోలాహలం మధ్య పురోహితుల వేదమంత్రాలతో నిర్వహించారు. డాక్టర్ సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో రంగరంగ వైభోగంగా స్వామి,అమ్మవార్ల కళ్యాణోత్సవం నిర్వహించగా వందలాదిగా భక్తులు తిలకించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో నిత్యాన్నదాత, శ్రీ సాంభశివచారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి, బిజెపి సీనియర్ నాయకుడు, ఆత్మకూరు వ్యవసాయమార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్ కుడుముల సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రివేడుకల పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మేకపాటి

### -అన్నదానానికి 2లక్షల విరాళం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు శివార్లలోని శ్రీ కాశీనాయనాశ్రమంలో ఈనెల 8వతేదీ నిర్వహించనున్న మహాశివరాత్రి వేడుకలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆశ్రమ భక్తబృందం నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి తనవంతుగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి 2లక్షల రూపాయల స్వంత నిధులను అందజేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనేక ఆలయాల సమాహారంగా ఉన్న కాశీనాయన ఆశ్రమంలో ప్రతిఏటాలాగా ఈదపా కూడా మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు గావిస్తున్నారు. భక్తులు పోటెత్తుతుంటారు. అందుకుతగిన ఏర్పాట్లలో భక్తబృందం ఉన్నారు.

# బృహత్తర నిత్యాన్నదానం అత్యద్భుతం -పేదలకు వరప్రసాదం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వవైద్యశాలలో స్థానికుడు, హైదరాబాదులో స్థిరపడిన శ్రీసాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి ఏర్పాటుచేసిన నిత్యాన్నదాన కార్యక్రమం పేదలపాలిట వరప్రసాదంగా ఉంటూ వారి అవసరాలు తీరుస్తూ అందరూ అత్యంత సంతృప్తిపొందడంతోపాటు అన్నివర్గాల వారు ముక్తకంఠంతో దాత వితరణ,దానగుణాలను కొనియాడుతున్నారు. సోమవారం పరమేశ్వరరెడ్డి స్వయంగా భోజనాలు చేయడం, వడ్డించడం తదితర కార్యక్రమాలను పర్యవేక్షించారు. హాస్పిటల్‌కు వచ్చే ఔట్‌పేషెంట్లు, వారితోపాటు వచ్చే సహాయకులు, ఇన్‌పేషెంట్ల వద్ద ఉంటుండే సహాయకులకోసం కంచిపరమేశ్వరరెడ్డి తన జన్మస్థలంలో సామాజికసేవా కార్యక్రమం నిర్వహించాలన్న తలంపుతో పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. అందుకుగాను దాదాపు 60లక్షల రూపాయల వ్యయంతో స్వంత భవనం కూడా నిర్మించారు. రోజుకు కనీసం 700మందికి అత్యంత రుచికరంగా,హెూటల్‌భోజనాన్ని మరిపించే విధంగా నాలుగుకూరలు, రసం, మజ్జిగలతో అందరికీ సమకూరుస్తున్నారు. కంచి దాతృత్వం, సేవాగుణంలను అన్నివర్గాల వారు కొనియాడుతుంటారు. ఈ అన్నదాన కార్యక్రమం ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. పట్టణానికి 2కిలోమీటర్లదూరంలో హాస్పిటల్ ఉన్నందున రోగులు, వారి బంధువులు హాస్పిటల్‌లో వైద్యపరిక్షలు చేయించుకొని వ్యయప్రయాసలతో ఆత్మకూరుకు వెళ్ళి భోజనాలు తెచ్చుకోవడం ఇబ్బందికరంగా ఉన్న పరిస్థితిని గమనించిన కంచి ఈ బృహత్తర అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. దాంతో వివిధ ప్రజాసంఘాల వారు, ఉద్యోగ,భక్తమండలి,ఉపాధ్యాయ వర్గాలవారు తరచూ అక్కడికెళ్ళి తమవంతుగా స్వచ్ఛందంగా సేవలందిస్తుంటారు. ఈకార్యక్రమాన్ని కంచి మిత్రబృంద ప్రతినిధులు మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి, కె.వి.శేషారెడ్డి, కుడుముల సుధాకర్‌రెడ్డిలు నిత్యం పర్యవేక్షణ చేస్తుంటారు. స్థానిక తెలుగుభారతిసేవాసమితి ప్రతినిధులు నిత్యం సేవలందిస్తుంటారు. అనేక వర్గాలవారు కూడా స్వచ్ఛందంగా సేవలందిస్తుంటారు. అక్కడి అన్నదాన కార్యక్రమం, హాస్పిటల్‌కు



వచ్చే పేదలు భోజనం చేస్తుండడం తదితరాలను వారు పరిశీలించి దాత కంచిపరమేశ్వరరెడ్డి సేవానిరతిని కొనియాడుతున్నారు. జన్మనిచ్చిన గడ్డపై భారీవ్యయంతో అత్యంత బృహత్తర నిత్యాన్నదాన కార్యక్రమం ప్రారంభించడం, జన్మస్థలానికి పెద్ద మొత్తంలో స్వంతనిధులు వెచ్చించి శాశ్వతంగా కొనసాగించేలా నిర్ణయించడం సంతోషదాయకమని ,ఈ కార్యక్రమం ప్రారంభించి ఈనె30వతేదీకి ఏడాది పూర్తవుతుందని పరమేశ్వరరెడ్డి పేర్కొంటూ తనవంతుగా ఆత్మకూరు ప్రజలకు మరింతగా సేవలందించాలన్న తలంపు, సంకల్పంతో ఆరేడు నెలల క్రితం నుండి మున్సిపల్ పరిధిలో ఎవరైనా మృతిచెందితే ఆ కుటుంబాలకు 10వేల రూపాయల వంతున ఆర్థికసాయమందిస్తున్నానని, దాంతో పాటు మృతిచెందిన వారి కైలాసయాత్రకోసం ఒక వాహనాన్ని, మృతదేహాలను భద్రపరుచుకునేందుకు నాలుగు శీతలశవపేటికలను(ఫ్రీజర్లు)ను కూడా సమకూర్చానని, ఈసేవలు అందరికీ వినియోగపడుతుండడం తనకెంతో సంతృప్తినిస్తుందని పరమేశ్వరరెడ్డి పేర్కొన్నారు. తమ కార్యక్రమానికి అందరూ సహకారమందించాలని, సలహాలు, సూచనలు ఇవ్వాలని పరమేశ్వరరెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో నిత్యాన్నదాన కార్యక్రమపర్యవేక్షకులు జయేంద్రప్రసాద్‌రెడ్డి, కె.వి.శేషారెడ్డి.కుడుముల సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎడతెగని కోటపాడు రోడ్డు సమస్య





### -నిధులు మంజూరైనా ప్రారంభం కాని పనులు

### -విద్యార్థులు, గ్రామస్థుల నిరసన

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలం కోటపాడు గ్రామ రహదారి దుస్థితి అత్యంత దయనీయంగా ఉండగా ఆగ్రామానికి చెందిన విద్యార్థులు, గ్రామస్థులు ఎన్నిదపాలు నిరసన తెలిపినా సమస్య పరిష్కారం కావడం లేదంటూ ఇటీవల మళ్ళీ నిరసనకు దిగారు. మహిమలూరు మజరా గ్రామమైన కోటపాడుకు ఆత్మకూరు-రామస్వామిపల్లి రోడ్డు నుండి దాదాపు 3కిలోమీటర్లు ఉండగా మట్టిరోడ్డు కావడంతో నిత్యం దుమ్ముతో ఉంటూ నాలుగు చినుకులు పడినా బురదమయమై అడుగుపెట్టలేని పరిస్థితి ఉంది. ఆగ్రామం నుండి మహిమలూరుకు పాఠశాలకు వెళ్లే విద్యార్థులు బురదలో అడుగుపెట్టి నడవేలక నానా అవస్థలు పడుతూ పలుదపాలు అదే రోడ్డుపై బురదలో నిరసనకు దిగారు. గత నెలలో ఆత్మకూరులో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ విచ్చేయగా ఆరోజు కూడా విద్యార్థులు, గ్రామస్థులు నిరసన వ్యక్తంచేసి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. నిరసన అంటూ పాఠశాలలకు వెళ్ళకుండా ఇకపై రారాదని, తాను చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చారు. గతనెలలో కలెక్టర్ ఈసమస్యపట్ల స్పందించి సిమెంటురోడ్డు నిర్మాణానికి 73కోట్ల రూపాయలు మంజూరు చేశారు. అయితే పనులు చేసిన కాంట్రాక్టర్లకు ప్రభుత్వం బిల్లులు మంజూరుచేయకపోతుండడంతో కోటపాడు రోడ్డు నిర్మాణానికి ఎవరూ ముందుకు రాలేదని చెబుతున్నారు. దాంతో కలెక్టర్ స్పందించి విద్యార్థుల, గ్రామస్థుల అవస్థలు గమనించి నిధులు మంజూరు చేసినా పనులు జరిగే పరిస్థితి లేకపోవడంతో రెండు నెలలక్రితం కురిసిన వర్షానికి ఈరోడ్డు బురదమయమై కాలుపెట్టలేని పరిస్థితి ఏర్పడగా మరోదపా గ్రామస్థులు, విద్యార్థులు ఆ బురదలో దిగి నిరసన తెలిపారు. నిధులు మంజూరు చేసిన కలెక్టర్ తమ అవస్థలు గమనించి అధికారులద్వారానైనా పనులు ప్రారంభించాలని, తమ సమస్యను పరిష్కరించాలని, తమ అవస్థలు తొలగించాలని వారంతా కోరుతున్నారు.

# మస్తాన్ రెడ్డిని సన్మానించిన జన సైనికులు

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**మండలంలోని చెంబేడు గ్రామానికి చెందిన మరుపూరు మస్తాన్ రెడ్డి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కి రాజీనామ చేసి నెల్లూరు లోని విపిఆర్ కన్వెన్షన్ నందు తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు దగ్గర పార్టీ కండువ కప్పించుకొని తెలుగు దేశం పార్టీ తీర్థం పూచ్చుకున్న సందర్భంగా టీడీపి జనసేన పార్టీ పొత్తులో భాగంగా జనసేన సైనికులు వారిని కలిశారు. మండల జనసేన పార్టీ అధ్యక్షులు మల్లాం విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జనసైనికులు మరుపూరు మస్తాన్ రెడ్డి నివాసం వద్దకు చేరుకొని శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు.చెంబేడు పంచాయతీ నందు టీడీపి జెనసేన జెండాలను రెపరెప లాడే విధంగా మా వంతు కృషి చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన సైనికులు



పిన్నాబత్తిన సందీప్, తోటి వేణు, మూరతొట్టి సాయి, చెంబేటి కుపెంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన పెద్దిరెడ్డి మంత్రాంగం.

### దేవారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే వరప్రసాద్



**వాకాడు మేజర్ న్యూస్** .వాకాడు మండలం రావిగుంటపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్, వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవారెడ్డి సురేంద్ర రెడ్డి అనారోగ్యంతో ఇటీవల మరణించారు.
సోమవారం గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు వాకాడు మండలం రావిగుంటపాలెం లోని వారి నివాసానికి వెళ్లి దేవారెడ్డి సురేంద్ర రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి తండ్రి దేవారెడ్డి రఘురామిరెడ్డిని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు మాట్లాడుతూ పేద ప్రజలుకు ఎప్పుడు అండగా వుండే మంచి వ్యక్తి సురేంద్ర రెడ్డిని కోల్పోవడం చాలా బాధగా ఉందన్నారుసురేంద్ర రెడ్డి మృతి పట్ల ఆయన సంతాపం తెలియజేశారు. కుటుంబ సభ్యులుకు ఎమ్మెల్యే తన సానుభూతిని వ్యక్తం చేశారు.

### టిడిపి అభ్యర్థి నెలవల విజయశ్రీ ని కలిసిన పలువురు నేతలు



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్**సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నెలవల విజయశ్రీ ని సోమవారం నాయుడుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పలువురు టిడిపి నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. గత రెండు రోజుల క్రితం వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరిన కట్టా వెంకటరమణారెడ్డి,షేక్ రఫీ పలువురు నాయకులు నెలవల విజయశ్రీ ని కలిశారు. ఈ సందర్భంగా వారు టిడిపి అభ్యర్థి నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం లకు శాలువాలు కప్పి,పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నెలవల విజయ శ్రీ విజయం కోసం సమన్వయంతో పని చేస్తామని తెలియజేశారు. 6 గంట తెలుగుదేశం పార్టీ నాయకులు పలుకూరు ముత్యాలయ్య,మొండెం బాబు,హంసా పృథ్వి, పసల చంగయ్య తదితరులు ఉన్నారు.

### టిడిపి అభ్యర్థి నెలవల విజయశ్రీ ని కలిసిన పలువురు నేతలు



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్**సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నెలవల విజయశ్రీ ని సోమవారం నాయుడుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పలువురు టిడిపి నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. గత రెండు రోజుల క్రితం వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరిన కట్టా వెంకటరమణారెడ్డి,షేక్ రఫీ పలువురు నాయకులు నెలవల విజయశ్రీ ని కలిశారు. ఈ సందర్భంగా వారు టిడిపి అభ్యర్థి నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం లకు శాలువాలు కప్పి,పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నెలవల విజయ శ్రీ విజయం కోసం సమన్వయంతో పని చేస్తామని తెలియజేశారు. 6 గంట తెలుగుదేశం పార్టీ నాయకులు పలుకూరు ముత్యాలయ్య,మొండెం బాబు,హంసా పృథ్వి, పసల చంగయ్య తదితరులు ఉన్నారు.





### కిలివేటి గెలుపే లక్ష్యంగా ఐక్యత చాటిన వైసీపీ సూళ్లూరుపేట నాయకులు.

### హర్షం వ్యక్తం చేస్తున్న వైసీపీ శ్రేణులు.

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్.**సూళ్లూరుపేట రాజకీయ నాయకుల మధ్య అనిచ్చితిపై రాష్ట్ర విద్యుత్, అటవీ,భూగర్భ గనుల శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంత్రాంగం సక్సెస్ సాధించింది.సూళ్లూరుపేట నియోజక వర్గానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులుసోమవారం తిరుపతిలోని మంత్రి నివాసానికి అందరూ ఒక్కటై వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం సూళ్లూరుపేటలో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి హాజరై దిశా నిర్దేశం చేసిన పెద్దిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఆత్మీయ సమావేశంలో నాయకుల మధ్య సమస్యలను తెలుసుకుని దిశా నిర్దేశం చేస్తూ రాబోవు ఎన్నికలలో అందరూ కలిసికట్టుగా కృషిచేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించడం ద్వారా జగనన్నకు మద్దతు ప్రకటించాలని కోరారు. రామచంద్రారెడ్డి నెరపిన మంత్రాంగం ఫలించడంతో నాయకులందరూ కలిసికట్టుగా మంత్రిని కలిసి ఐక్యతను చాటాడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన వారిలో కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, వారితో పాటు కట్టా సుధాకర్ రెడ్డి,కట్టా కమలాకర్ రెడ్డి, తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి,ఓజిలి వెంకటరెడ్డి,పోలం మరెడ్డి శేఖర్ రెడ్డి,రాయపాటి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.రాబోయే ఎన్నికల్లో సూళ్లూరుపేట నియోజకవర్గంలోని నాయకులందరూ కలిసికట్టుగా కిలివేటి సంజీవయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పెద్దిరెడ్డి సూచించారు.

## 108 ,104 వాహనాలకు వైసీపీ సర్కార్ ఊపిరి

### గ్రామీణ ప్రజలకు విశేష సేవలందిస్తున్న ఆరోగ్య రధాలు

### వాహనాల పనితీరుపై ప్రజల హర్షం







**కోట, మేజర్ న్యూస్** ఆపదలో ఉన్న ప్రజల ప్రాణాలను కాపాడడంలో కీలకపాత్ర పోషిస్తూ అపర సంజీవనులుగా పేరుందిన 108, గ్రామంలోనే వైద్య సేవలు అందించే 104 వాహన సేవలకు వైసిపి సర్కార్ మళ్లీ ఊపిరి పోసింది. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన 108 ,104 సేవలను గత టిడిపి చంద్రబాబు నాయుడు పాలనలో పట్టించుకున్న నాధుడే కరువయ్యాడు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో గర్భిణులు, ప్రమాదాల్లో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించేందుకు నానా ఇబ్బందులు పడేవారు. టిడిపి ప్రభుత్వం108 సేవలను తీవ్రంగా నిర్లక్ష్యం చేసి అటకెక్కించింది. 104 సేవలను తూతూ మంత్రంగా నిర్వహించేది. బాధితులు 108కు ఫోన్ చేసినా సకాలంలో అందుబాటులోకి రాకపోవడంతో బాధితులను వారి బంధువులు ఆటోలో తీసుకెళ్లాల్సిన దుస్థితి దాపురించేది. ఆ సమయంలో ప్రజలు మహిళలు పడిన బాధలు వర్ణనాతీతం. వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఈ సేవలను సరికొత్త హంగులతో పునరుద్ధరించి నూతనంగా108, 104 వాహనాల్లో అధునాతన పరికరాలను సదుపాయాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇన్నేళ్ల తర్వాత మళ్లీ ప్రభుత్వ వాహనాలు అందుబాటులోకి రావడం అందిస్తున్న సేవలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలను కాపాడే 108 ,104 వాహనాలను ప్రతి మండలానికి కేటాయించి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రాణదాతగా నిలిచారని పలువురు ముక్తకంఠంతో చెబుతున్నారు. నిర్వీర్యం అయిపోయిన వాహనాలను కరోనా లాంటి విపత్కర పరిస్థితుల తర్వాత బాధితులు ఎలాంటి ఇబ్బందులు పడకూడదని 108 104 సేవలను నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తూ నైపుణ్యం కలిగిన వైద్య సిబ్బందిని ఎంపిక చేసి అధునాతన సౌకర్యాలతో అందుబాటులోకి తీసుకు రావడం పై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## మీ ఆడపడుచుగా ఆదరించి గెలిపించండి- నెలవల



**దొరవారిసత్రం (సూర్య) మేజర్ న్యూస్:–** తెలుగుదేశం పార్టీ అధిష్టానం నమ్మిక ఉంచి సూళ్లూరుపేట పార్టీ అభ్యర్థిగా నిలిపిన డాక్టర్ నెలవల విజయశ్రీ నీ మీ ఆడపడుచు గా ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించడని మాజీ ఎంపీ, నియోజకవర్గ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు సోమవారం మండల కేంద్రంలో పార్టీ నాయకుల పరిచయ వేదికకు హాజరై అభ్యర్థి పరిచయ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా నెలవల మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలనను అరికట్టాలంటే రాష్ట్రంలో చంద్రబాబునాయుడునీ ముఖ్యమంత్రినీ చేసుకోవాలన్నారు నియోజకవర్గంలో ధన బలంతో గెలవాలనుకుంటున్న వైకాపా నేతల ప్రయత్నాలను విచ్చన్నం చేయాలంటే ప్రజాదరణ ఎంతో ముఖ్యమని గుర్తు చేశారు మండలంలోని తెలుగుదేశం జనసేన నాయకులు ఉమ్మడి ప్రణాళికతో ఓటర్లను ఆకట్టుకొని అభ్యర్థిని విజయశ్రీని అఖండ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు డబ్బుతో కొనలేనిది అభిమానం ఆదరణను చూపి ప్రజాభిమానం చూర కొనాలని అన్నారు నియోజకవర్గంలో వైకాపా నేతలు నిత్యం అక్రమార్జన పనిలో భాగంగా ఇసుక, ఎర్ర గ్రావెల్ తరలిస్తూ అక్రమార్చన పనిలో ఉన్నారని అన్నారు. కొందరు నాయకులు అయితే గంజాయి, హాన్స్ గుట్కా, వంటి మత్తు పదార్థాలు అమ్మే వ్యాపారస్తులకు కొమ్ము కాస్తూ యువత భవితను నాశనం చేస్తున్నారని విమర్శించారు ఏది ఏమైనా సూళ్లూరుపేట నియోజకవర్గం లో పెను మార్పు వచ్చిందని, తటస్థ వైకాపా నేతలు మనకు అండ దండలు చూపిస్తున్నారని తెలియజేశారు. ఎన్నికలలో తెలుగుదేశం అభ్యర్థి విజయశ్రీని గెలుపుకు ప్రతి నాయకుడు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమసాని శ్రీనివాస నాయుడు, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోను జకరయ్య,మండల బీసీ సెల్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మండల యూత్ లీడర్ విజయ్ కుమార్, మైనార్టీ నాయకుడు షబ్బీర్,ఏకొల్లు మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, బాబు నాయుడు, సంపత్, రాష్ట్ర యూత్ అధ్యక్షులు మాధవ నాయుడు, తిరుపతి పార్లమెంట్ మహిళా సెక్రటరీ సుజాత మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

### ఆటో డ్రైవర్లకు, దుకాణాదారులకు కౌన్సిలింగ్..

### ఎస్ఐ డి.రామకృష్ణ..



**పొదలకూరు మేజర్ న్యూస్..**కొత్తగా వచ్చిన ఎస్ఐ డి.రామకృష్ణ సోమవారం స్థానిక ఆటో డ్రైవర్లకు, దుకాణాదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. డ్రైవర్లను స్టేషన్ కు పిలిపించి పలు సూచనలు ఇచ్చారు. మద్యం తాగి వాహనం నడపడం, సరైన పత్రాలు లేకుండా వుండడం, టౌన్ పరిధిలో ఎక్కడపడితే అక్కడ ఆటోలను పార్కింగ్ చేయడం, అతివేగం, అధిక లోడ్ ప్యాసెంజర్లను ఎక్కించుకోవడం లాంటివి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ప్రతి ఆటోలో ఓనర్ వివరాలు తెలిపే క్యూఆర్ కోడ్ స్కానర్ తప్పనిసరిగా వుండాలన్నారు. అలాగే అనుమానాస్పద వ్యక్తులు ఆటోలలో ప్రయాణించినప్పుడు వారి సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం పంచాయతి బస్టాండ్ లో పూల దుకాణాదారులు మార్జిన్ దాటి వచ్చి దుకాణాలు నిర్వహిస్తూ అటు ట్రాఫిక్ కు, ఇటు ప్రజలకు ఇబ్బందులు గురిచేస్తున్నారనే అభియోగాలు వున్నాయన్నారు. ఇకపై మార్జిన్ దాటి రాకుండా వ్యాపారాలు చేసుకోవాలన్నారు. అలాగే ద్విచక్ర వాహనాలు గంటల తరబడి ఒకే చోట పార్కింగ్ లో వున్నా అనుమానాస్పదంగా కేస్ బుక్ చేసి, ఆ వాహనాలను సీజ్ చేస్తామన్నారు. కావున ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖ వారితో సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, స్థానిక ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

### దివిపాలెం పంచాయతీ వైసీపీ నుండి 100

### కుటుంబాలు టీడీపీలో చేరిక.



**గూడూరు రూరల్. మేజర్ న్యూస్.** గూడూరు పురపాలక సంఘంలోని దివి పాలెం పంచాయితీ లో సోమవారం బాబు షూరిటి %--% భవిష్యత్ కి గ్యారెంటీ ఇంటింటికి ప్రచార నిర్వహించారు.దివి పాలెం పంచాయితీ టిడిపి నాయకులు పరిమళ కృష్ణ,పెరిమి కృష్ణ,సన్నీ బోయిన సురేష్,పేరుబోయిన రమణయ్య,బుడతాటి ఉమామహేశ్వరరావు, వెంకయ్య తదితర నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతూ బాబు షూరిటీ భవిష్యత్తు కి గ్యారెంటీ కరపత్రాలను అందిస్తూ, ఒక్క ఛాన్స్ తో ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని ఎలా నాశనం చేశారో.చంద్రబాబు నాయుడు సూపర్ 6 పథకాలను నియోజకవర్గం పరిశీలకులు కరిముల్లా కలసి వివరించి 100 కుటుంబాల వైసీపీ వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వాణించిన. టిడిపి కండువాలను వేశారు.వెంకయ్య, బాబీ, చిట్టెటి రాజేశ్వరి, రమణమ్మ, శేషమ్మ,కిరణ్,రాజేశ్వరమ్మ, దొడ్డగ రమణమ్మ తదితరులను పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లు రాజు,ఏసుపాక పెంచలయ్య, నరసరాజు, సురేంద్ర, శ్రీపాదం ఉదయ్, దివి పాలెం యువత పవన్, శ్రీను బాబి, నాని, పంచాయతీలోని ఇతర నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా తీర్చి దిద్దేందుకు కృషి

### -చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ



**గూడూరు, మేజర్ న్యూస్** రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్రప్రదేశ్ గా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకారాన్ని అందించాలని స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఛైర్మెన్ పొణక దేవసేనమ్మ కోరారు. స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్యాలయంలో జరిగిన పాలక మండలి సమావేశంలో వారు పాల్గొని అధికారులు, డైరెక్టర్లతో సుదీర్ఘంగా చర్చించారు. పొనకా దేవసేనమ్మ అద్యక్షతన జరిగిన సమావేశంలో ముందుగా కొత్తగా ఎంపికైన మార్కాపురం, పిఠాపురం, బద్వేలు డైరెక్టర్లు ఆమెకు అభినందనలు తెలిపారు. అనంతరం సమావేశంలో పలు అభివృద్ధి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా సంస్ద చైర్ పర్సన్ దేవసేనమ్మ మాట్లాడుతూ చెత్త రహిత రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ ను ఉంచడమే తమ లక్ష్యమని వివరించారు. అలాగే సంస్ద ఎండి గంధం చంద్రుడు గతేడాది స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ సాధించిన ప్రగతిని వివరించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో భాగంగా గతేడాది రాష్ట్రానికి నాలుగు జాతీయ అవార్డులు, రాష్ట్రానికి ఒక అవార్డు లభించాయన్నారు. ఆలిండియా క్లీన్ సిటీలో నాలుగవ ర్యాంక్ గ్రేటర్ విశాఖపట్నంకు, విజయవాడకు ఆరో ర్యాంకు, తిరుపతికి ఎనిమిదో ర్యాంకు, గుంటూరుకు ఫాస్ట్ మూవింగ్ సిటీగా రెండో ర్యాంకు, పులివెందులకు క్లీన్ సిటీగాను, నాలుగు పట్టణ స్దానిక సంస్దలు విజయవాడ, తిరుపతి, గుంటూరు ఐదు స్టార్ సర్టిఫికేషన్ లను పొందామని గంధం చంద్రుడు తెలిపారు. ఇలా సాధించిన ప్రగతిని ఆయన సమావేశంలో వివరించారు.

# జాతీయ. రాష్ట్రస్థాయి లో పాల్గొన్న క్రీడాకారులకి అభినందన సభ.

గూడూరు రూరల్. మేజర్ న్యూస్. స్థానిక జి ఎస్ ఆర్ ఎమ్ మున్సిపల్ హై స్కూల్ లో జాతీయ రాష్ట్రస్థాయి లో పాల్గొన్నటువంటి క్రీడాకారులకు అభినందన సభను సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గూడూరు ఎంఈఓ 2 కాంచన ప్రగతి సేవ సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ క్రీడాకారులను ఉద్దేశించి . సాధించిన ఘనతను ప్రశించారు, ఎంఈఓ కాంచన మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారం ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని తెలియజేశారు, ఆటలాడటం వలన శరీరక అభివృద్ధి మానసిక వికాసం చెందుతాయని తెలియజేశారు. ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేట్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆటల ద్వారా మాత్రమే గుండె ధైర్యం సాహసాలు సమాజంలో గుర్తింపు దక్కుతుందని, ప్రతి ఒక్కరూ ఆట్లాడి పాఠశాలకు మరియు గూడూరుకు రాష్ట్ర మరియు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అదేవిధంగా జి ఎస్ ఆర్ మున్సిపల్ హై స్కూల్ క్రీడల్లో ముందు ఉండటానికి కారణమైన విద్యార్థులకు శిక్షణ ఇచ్చినటువంటి వ్యాయామ ఉపాధ్యాయుడు ఎస్ వెంకటసుబ్బయ్యను అభినందించడం జరిగింది.

తదుపరి వివిధ జిల్లాల్లో జరిగినటువంటి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నటువంటి 12 మంది విద్యార్థులను జాతీయ స్థాయిలో ఇటీవల అహ్మదాబాద్



పాల్గొన్నటువంటి ఎన్ నవీన్ కుమార్ ఎస్కే లాజిక్ ను అభినందించడం జరిగింది.కార్యక్రమంలో విద్యార్థులకు క్రీడా దుస్తులు మెడల్స్ ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె మునావర్ భాష, వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్ వెంకటసుబ్బయ్య ఉపాధ్యాయులు ఐ శ్రీనివాసులు, ఎస్ విజయలక్ష్మి, టి సుమనప్రియ, మ్యాజిక్ బస్సు కోఆర్డినేటర్ లతా మొదలైన పాల్గొన్నారు.

# ఇస్రో యువికా కార్యక్రమానికి దరఖాస్తులు ఆహ్వానం

### దరఖాస్తుకు

### తుది గడువు మార్చి 20

### - 9వ తరగతి విద్యార్థులకు

### గొప్ప అవకాశం

**కొండాపురం, మేజర్ న్యూస్ ::** గ్రామీణ విద్యార్థులకు స్పేస్ టెక్నాలజీ పై ప్రాథమిక విజ్ఞానాన్ని అందించడానికి , వారిని భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో నిర్వహిస్తున్న యువ విజ్ఞాన కార్యక్రమం (యువికా) 2024 నోటిఫికేషన్ విడుదలైంది. భారత ప్రభుత్వం పిలుపునిచ్చిన జై విజ్ఞాన్-జై అనుసంధాన్ లోహాభాగంగా ఇస్రో 2019 న యువిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.హాఈ ఏడాది యువికా కార్యక్రమంలో పాల్గొనడానికి 9వ తరగతి చదువుతున్న విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. మార్చి 20 లోపు విద్యార్థులు ఆన్ లైన్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.హాఎంపికైన 150 మంది విద్యార్థులకు వేసవి సెలవులలో దేశవ్యాప్తంగా ఉన్న 7 ఇస్రో కేంద్రాలు శ్రీహరికోట, హైదరాబాద్ ,డెహ్రాడూన్, తిరువనంతపురం, బెంగళూరు, అహ్మదాబాద్, షిల్లాంగ్ లలో మే 13 నుంచి 24 వరకు రెసిడెన్షియల్ శిక్షణ ఇస్తారు. ఈ శిక్షణలో శాస్త్రవేత్తలతో చర్చలు, ల్యాబ్ సందర్శనలు, నిపుణులతో సంభాషణలు, ఫీడ్ బ్యాక్ ఉంటాయి. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ఈ విద్యా సంవత్సరంలో 9వ తరగతి చదువుతున్న వారు మాత్రమే అర్హులు. 8వ తరగతిలో సాధించిన మార్కులు, ఆన్ లైన్ క్విజ్, గడిచిన మూడు సంవత్సరాలలో పాఠశాల, జిల్లా ,రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన, ఒలింపియాడ్ పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారు, క్రీడా పోటీలలో విజేతలు, గడిచిన మూడేళ్లలో స్కౌట్స్, గైడ్స్, ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ లలో సభ్యులుగా చేరి ఉన్నవారు, గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో చదువుతున్న వారికి ప్రాధాన్యత ఉంటుంది. ఎంపికైన విద్యార్థుల తొలి జాబితా మార్చి 28న రెండవ జాబితా ఏప్రిల్ 4న విడుదల చేస్తారు. దరఖాస్తు మరియు పూర్తి వివరాలకు యువికా వెబ్ సైట్ సందర్శించవలసి ఉంటుంది. అర్హత, ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ చక్కని అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా సీనియర్ గణిత ఉపాధ్యాయులు చల్లా చంద్రశేఖర్ రెడ్డి తెలియజేస్తున్నారు.

# వధూ వరులను ఆశీర్వదించిన "ఆనం "



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** సంగం మండలం, సిద్దీపురం వాస్తవ్యులు, ప్రముఖులు సూరా శ్రీనివాసులురెడ్డి- శ్రీమతి శ్రమాదేవి దంపతుల కుమారుడు చి.డా.యాచెంద్రకుమార్ రెడ్డి - చి.ల.సౌ. డా. అబిజ్ఞ ల వివాహా రిసెప్షన్ కార్యక్రమానికి మాజీ మంత్రి వర్యులు వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి హాజరయ్యారు. వధూ వరులను ఆశీర్వదించిన రామ నారాయణ రెడ్డి వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భద్రత మా ప్రాణం...

## ప్రాజెక్టు ఉన్నతాధికారి సునీల్ కుమార్ గుప్తా.



**ముత్తుకూరు, మార్చి 4( మేజర్ న్యూస్)** భద్రత తమ ప్రాణమని ఎస్ ఈ ఐ ఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ స్పష్టం చేసింది. ఎస్ ఈ ఐ ఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ఆపరేషన్ అండ్ మెయింటినెన్స్ ఉన్నతాధికారి సునీల్ కుమార్ గుప్తా అన్నారు. సోమవారం ఈ ప్రాజెక్టు నందు 53వ జాతీయ భద్రత వారోత్సవాలు నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా కార్యక్రమాన్ని నిర్వహించారు. భద్రతా ప్రమాణాలపై ప్రతిజ్ఞ చేయించారు. ఆపరేషన్ అండ్ మెయింటినెన్స్ ఉన్నతాధికారి మాట్లాడారు. ఈ నేపథ్యంలో జాతీయ భద్రతా మండలి వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం మార్చి 4వ తేదీ నుండి పదవ తేదీ వరకు జాతీయ భద్రతా వారోత్సవాలు జరుపుకోవడం సాంప్రదాయమన్నారు. ఈ సంవత్సరం ప్రాజెక్ట్ నందు సమర్ధవంతమైన పరిపాలన విధానం, అదేవిధంగా పర్యావరణ పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలు పాటిస్తూ చర్యలుతీసుకోవడం, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు భద్రతా నాయకత్వంపై దృష్టి' అనే ప్రధానాంశంపై ప్రత్యేకమైన విధానం పెట్టామన్నారు. భద్రత విషయంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన ఉద్యోగులు, సిబ్బందికి అవార్డులు ప్రదానం చేసి వారిని అభినందించారు. అదేవిధంగా ఎస్.ఈ.ఐ.ఎల్.ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సీఈఓ రాఘవ్ త్రివేది విజేతలకు అభినందనలు తెలియజేసి భద్రతా విషయంలో ఇంకా ప్రత్యేకమైన శ్రద్ధ చూపాలన్నారు.

# రాష్ట్రంలో వచ్చేది టిడిపి, జనసేన ప్రభుత్వమే.

## మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.



**ముత్తుకూరు మార్చి 4( మేజర్ న్యూస్)** జరగనున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేన విజయం సాధించి ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు చేస్తాయని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జోస్యం చెప్పారు. సోమవారం సాయంత్రం ఆయన కప్పల దొరువు, తాళ్లపూడి గ్రామపంచాయతీలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈనేపథ్యంలో ప్రతి ఇంటికి వెళ్లి ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సర్వేపల్లి నియోజకవర్గంలో జరిగే అవినీతి అక్రమాలపై రాజీ లేని పోరాటాన్ని కొనసాగిస్తున్నామని అన్నారు. మంత్రి కాకాణి అక్రమాలపై నిలదీసే క్రమంలో వెనుకంజవేమన్నారు. అన్ని కేసుల్లో పోరాటం చేస్తామని మాజీ మంత్రి సోమిరెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా కృష్ణపట్నం పోర్ట్ లో చనిపోయిన మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 50 లక్షలు నష్ట పరిహారం చెల్లించాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు వై కోదండ రామయ్య, విష్ణువర్ధన్ రావు, కొత్తపల్లి రమేష్ కుమార్, పల్లం రెడ్డి శ్రీధర్ రెడ్డి , పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ యాదవ్, తెలుగు యువత అధ్యక్షులు మునిరెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ అబ్దుల్ షఫీ ఉల్లా, మత్స్యకార కమిటీ విభాగం అధ్యక్షులు అక్కయ్య గారి ఏడుకొండలు, యల్లం గారి రమణయ్య,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సైకిల్ ఎక్కిన సాఫ్ట్వేర్ ఉద్యోగులు



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** పెళ్లకూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగులు తెలుగుదేశం పార్టీ సైకిల్ ఎక్కారు. నాయుడుపేటలోని సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం వారి నివాసం నందు మండల అధ్యక్షులు సంచి కిష్టయ్య ఆధ్వర్యంలో సుమారు 100 మందికి పైగా సాఫ్ట్వేర్ ఉద్యోగులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.ఇందులో భాగంగా మండలంలోని రోసనూరు రాజుపాలెం కి చెందిన చక్రదర్, కొండూరు రాజేంద్ర సుధీర్,దినేష్, జానా, సంతోష్, వెంకటేష్, వేదాంత్ సుమారు 100 మంది సాఫ్ట్వేర్ ఉద్యోగులు టీడీపి గూటికి చేరారు.ఈ సందర్భంగా సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయ్ శ్రీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సాఫ్ట్వేర్ ఉద్యోగులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజాసంకల్పయాత్రలో 2019 ఎన్నికలకు ముందు ప్రతి సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి యువతను మోసం చేశారని వారు తెలిపారు. రాష్ట్రంలోని యువత బాగుపడాలంటే చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉపాధి దొరకాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని వార తెలిపారు.సూళ్లూరుపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తరపున బరిలో దిగుతున్న నెలవల విజయశ్రీని అత్యధిక మెజారిటీతో గెలిపించే విధంగా సాఫ్ట్వేర్ ఉద్యోగులు తరపున మా వంతు కృషి చేస్తామని వారికి గట్టి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దామెర ప్రసాద్ నాయుడు, సూళ్లూరుపేట నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మెతుకు రమేష్ పార్థివదేహానికి నివాళులర్పించిన కావలి నియోజకవర్గ ఇంచార్జ్ అళహరి సుధాకర్.



**బోగోలు మేజర్ న్యూస్:-**మహిళా నాయకురాలు మెతుకు రాజేశ్వరి భర్త మెతుకు రమేష్ సోమవారం అకాల మరణం చెందటంతో బోగోలు బిట్రగుంట లోని వారి నివాసంలో మెతుకు రమేష్ గారి పార్థివదేహానికి కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అళహరి సుధాకర్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. భగవంతుండు వారి కుటుంబానికి అండగా ఉండాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వారితో కావలి నాయకులు కృష్ణ గారు, బోగోలు మండలం ప్రధాన కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.

## ఈవిఎమ్ పై అవగాహన



**కోట,మేజర్ న్యూస్** సాధారణ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పై తహశీల్దార్ నాగరాజరావు, ప్రతాప్ సోమవారంఅవగాహనకార్యక్రమంనిర్వహించారు. సాధారణ ఎన్నికలు సజావుగా సాగడంలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమైనదని అన్నారు. పొలింగ్ రోజున వినియోగించే బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి వి ప్యాట్ల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఈ వి ఎం ల సమస్య తలెత్తితే అదనంగా కేటాయించి అందుబాటులో వున్న ఈ వి ఎం లను వినియోగించడం ద్వారా ఎలాంటి అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్దంగా ఉండాలన్నారు. ఈ కార్య క్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మల్లిఖార్జున,సెక్టార్ అధికారులు, బి ఎల్ ఒ లు, డిజిటల్ అసిస్టెంట్లు, తది తరులు పాల్గొన్నారు.

## జనసేన ఆశయ సాధన సభ విజయవంతం.

## పార్టీ అధ్యక్షులు మనుబోలు గణపతి.



**ముత్తుకూరు మార్చి 4( మేజర్ న్యూస్)** ముత్తుకూరు మండల కేంద్రంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించబడిన జనసేన ఆశయ సాధన సభ విజయవంతం కావడం హర్షనీయమని మండల పార్టీ అధ్యక్షులు మనుబోలు గణపతి అన్నారు. సోమవారం ఆయన ముత్తుకూరు లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. జిల్లా పార్టీ నాయకుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా ముగించామన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా పార్టీ అధ్యక్షులు మను క్రాంత్ రెడ్డి, తిరుపతి పార్లమెంటు కమిటీ సభ్యులు ప్రసాద్ యాదవ్, జన సైనికులు సహకారం తీసుకున్నామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ బలమైన శక్తిగా ఉందని ముత్తుకూరు మండలంలో రోజురోజుకు బలోపేతం అవుతుందన్నారు. జనసేన పార్టీలో వర్గాలు లేవని జనసైనికులు అంతా సమిష్టిగా పనిచేస్తున్నారని పార్టీ అధ్యక్షులు మనుబోలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో సర్వేపల్లి నియోజకవర్గం నుండి ఉమ్మడి అభ్యర్థి ఎవరైనా పోటీ చేస్తే ఖచ్చితంగా జనసేన ముందంజలో ఉండి విజయానికి కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వీరబాబు, గిరిధర్, కసుమూరి, తాండ్ర శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు

## జనసేన పార్టీ సమన్వయ కమిటీ ఏర్పాటు



**ముత్తుకూరు, మార్చి 4 ( మేజర్ న్యూస్)** జనసేన పార్టీ సమన్వయ కమిటీని నూతనంగా నియామకం జరిగింది. ఈ విషయాన్ని నియోజకవర్గ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ బాబు సోమవారం తెలిపారు .మండల సమన్వయ కమిటీ అధ్యక్షులుగా షేక్ రహీం, ఉపాధ్యక్షులు అశోక్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కార్యదర్శి మోహన్ ,కోశాధికారి మస్తాన్, అధికార ప్రతినిధి నవీన్, కమిటీ సభ్యులుగా పవన్ తో పాటు మరి కొంతమందిని నియామకం చేసినట్లు సమన్వయకర్త బొబ్బేపల్లి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీని సక్రమంగా నడిపిస్తూ ముందుకు సాగుతామన్నారు

# వి.పి.ఆర్ ని కలిసి మాలమహానాడు నాయకులు



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని మాలమహానాడు నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నెల్లూరులోని వి.పి.ఆర్ ఇంటికి చేరుకున్న మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బల్లి వెంకయ్య, మాజీ ఎంపీటీసీ పుట్టా పద్మ, తదితరులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని శాలువా, పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. వి.పి.ఆర్‌ని వచ్చే ఎన్నికల్లో తప్పకుండా గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా యూత్ ప్రెసిడెంట్ బల్లి శరత్, అమర్‌నాథ్, గోపి, ఇతర ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వి.పి.ఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నెల్లూరు రూరల్ టిడిపి నాయకులు

**నెల్లూరు,మేజర్‌న్యూస్:** వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని నెల్లూరు రూరల్ టీడీపీ సీనియర్ నాయకులు రావెల్ల శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నెల్లూరులోని వి.పి.ఆర్‌నివాసానికి వచ్చిన వారు.. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. అనంతరం వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో భేటీ అయి వివిధ అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో బల్లి తిరుపాల్, నెమల్లపూడి రమేష్ రెడ్డి, ఎం. సుజనానంద చౌదరి, భూమి వెంకటేశ్వరరావు, తిరుపతి, ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే రామిరెడ్డి నివాసములో కాపుల ఆత్మీయ సమ్మేళనం





**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నివాసములో కాపుల ఆత్మీయ సమ్మేళనంతో కావలి నియోజకవర్గంలో కాపులందరూ సంఘటితమై ప్రభంజనంగా తరలివచ్చారు. అనంతరం రామ్ రెడ్డి గృహం జనసాంద్రమైంది. అనంతరం వాళ్ళు మాట్లాడుతూ, ఎమ్మెల్యేకి కాపులందరూ కాపులకు దూరంగా ఉంటున్నారని, పచ్చ మీడియా చేస్తున్న పిచ్చి రాతలకు పెట్టేందుకు కాపులందరూ ఐక్యంగా ఒక ఉద్యమంగా తరలి వచ్చారు. కాపుల ఆత్మీయ సమ్మేళనానికి నిండుతనాన్ని తీసుకొచ్చారు. ఎమ్మెల్యే వెంట కాపులందరూ ఉన్నామని రుజువు కొరకు ఈ సమావేశాన్ని నిర్వహించారు. కొంతమంది దుష్టశక్తులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు, కాపులందరూ ఐక్యంగా ఉన్నామని వారందరూ కూడా ఎమ్మెల్యే రామిరెడ్డికి బాసటగా నిలిచారు. కాపులందరూ ఒకే తాటిపై ఉన్నామని, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి అండదండలుగా నిలుస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఆత్మీయంగా అందరితో కలిసి వ్యవహరించే ప్రతాపరెడ్డికి కాపు కాసే దండుగా నిలబడి కురుక్షేత్రలో విజయతిలకం దిద్ది విజయుడుగా నిలబడతామని ఆత్మీయ సమ్మేళనంలో కాపులందరూ ఏకకంఠంతో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గ కాపు నాయకులు అందరూ పాల్గొని కాపు సమ్మేళనని విజయవంతం చేశారు.

# బాలికలు ఉన్నత విద్యను అభ్యసించాలి.

**కావలి మేజర్ న్యూస్:**సమాజంలో బాలికలు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని లోక్ అదాలత్ సభ్యులు ఎం. మాలకొండారెడ్డి తెలిపారు. ముసునూరు లోని ఆంధ్రప్రదేశ్ గురుకుల బాలికల పాఠశాలలో 10వ తరగతి వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న లోక్ అదాలత్ సభ్యులు మాట్లాడుతూ, నిరుపేదలయిన గిరిజన బాలికలు ఇష్టంతో చదివి 10వ తరగతిలో 500మార్కులు తగ్గకుండా మంచి మార్కులతో ఫలితాలు సాధించాలని కోరారు. మరో అతిథి గిరిజన బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ శ్యాం సుధాకర్ మాట్లాడుతూ, బాలికలు క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్చుకొని ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాలు సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి గురుకుల గిరిజన పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత అధ్యక్షత వహించి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి కష్టపడి చదివి నూరు శాతం ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. తదుపరి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ



కార్యక్రమంలో సంయుక్తసేవా సంస్థ అధ్యక్షులు సురేంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కావ్య కృష్ణారెడ్డిని కలిసిన కాకర్ల సురేష్

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో ముసునూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కావలి తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డిని ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కాకర్లసురేష్ సోమవారం మర్యాదపూర్వకంగా కావ్య కృష్ణారెడ్డిని కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని అందించారు.. అనంతరం కొద్దిసేపు ప్రస్తుతం కావలి మరియు ఉదయగిరి నియోజకవర్గాల రాజకీయ పరిస్థితుల గురించి చర్చించుకోవడం విశేషం.



## రాపూరు లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న రామ్ కుమార్ రెడ్డి, మురళీధర్



**రాపూర్ మేజర్ న్యూస్:–** రాపూర్ పట్టణంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కాపు వీధి, చాకలి వీధి, కుమ్మరి వీధిలో వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి , మేరిగా మురళీధర్ లు పర్యటించారు. వారికి స్థానికు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా జగనన్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయా లేదా అనే విషయాన్ని ప్రజలను అడిగి వారు తెలుసుకున్నారు. దుష్ట చాతుష్టయం ఎన్ని ఆరోపణలు కుట్రలు చేసిన 2024 లో జగనన్నకు ప్రజలు బ్రహ్మరథం పడతారన్నారు. రామ్ కుమార్ రెడ్డి ఎండను కూడా లెక్కచేయకుండా జగనన్న సంక్షేమ పథకాలును ప్రజలకు వివరిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అర్హత ఉండి పథకాలు అందని లబ్ధిదారులకు వెంటనే ఆ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు,వెంకటగిరి నియోజకవర్గానికి వైయస్సార్సీపీ అభ్యర్థిగా పోటీ చేసే రామన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తద్వారా రాపూరు మండలం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని ఎమ్మెల్సీ మేరిగా మురళీధర్ మాట్లాడారు. కార్యక్రమంలో రాపూరు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పాప కన్ను మధురెడ్డి, రాపూర్ మండలం వైయస్ఆర్సీపీ అధ్యక్షులు పాప కన్ను దయాకర్ రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాలకొండయ్య కుటుంబాన్ని పరామర్శించిన కావ్య.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణం పాత్రకి చెందిన కోనంకి మాలకొండయ్య మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం కావలి తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి సోమవారం పాతఊరు మాలకొండయ్య గృహానికి చేరుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మృతికి గల కారణాలు తెలుసుకున్నారు. కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కావ్య కృష్ణారెడ్డి తో పాటు 5వ వార్డు టిడిపి ఇంచార్జ చిలకపాడు శ్రీనివాసులు నాలుగో వార్డ్ ఇన్చార్జి మద్దూరు వెంకటకృష్ణ ఏడవ వార్డు ఇంచార్జ్ పాపన పోయిన సురేష్ ఆరవ వార్డు ఇన్చార్జి జంపాని ప్రసాద్, మరియు జనిగళ్ళ మనోహరయాదవ్, బొంతసాయి, ఉప్పాలశీనుగౌడే బూచిరవి ,టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.